

జివి ఫుట్‌బాల్ బాధితులకు న్యాయం చేయాలి

కడప అర్బన్ : జివి ఫుట్ బాల్ యాప్‌లో పెట్టుబడులు పెడితే అధిక లాభాలు వస్తాయంటూ కొంతమంది ఏజెంట్లు ప్రచారం చేసి దాదాపు రూ.50 కోట్ల కుంభ కోణానికి పాల్పడ్డారని, దీనిపై విచారించి బాధితులకు న్యాయం చేయాలని డివైఎఫ్ఐ నగర కార్యదర్శి డి.ఎం. ఓబులేసు డిమాండ్ చేశారు. మంగళవారం పాత బస్టాండ్‌లోని డివైఎఫ్ఐ కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రోజురోజుకూ సైబర్ నేరాలు పెరిగిపోతున్నాయని తెలిపారు. ఇటీవల కాలంలో మరాఠీ వీధిలో ఉన్న రెక్కాడితే గాని డొక్కాడని పేద కుటుంబాలను బాలాజీ నగర్‌లో ఉన్న ఓ కుటుంబం పరిచయం చేసుకుని మీరు రూ.50 వేలు డబ్బులు పెట్టుబడులు పెడితే వంద లాభాలు వస్తాయని నమ్మబలికించి ఏజెంట్‌కు అందజేశారన్నారు. నెల తర్వాత లాభాలు కాదు కదా కనీసం వారు ఇచ్చిన రూ.50 వేలు డబ్బులు కూడా ఇవ్వకుండా బ్లాక్ మెయిల్ చేసే పద్ధతుల్లో ఉన్నారన్నారు. పోలీసులు వెంటనే స్పందించి బాధితులు న్యాయం చేయాలని కోరారు.

'పుట్లంపల్లి' తవ్వకాలపై విచారణ!

6న మూడు శాఖల అధికారుల తనిఖీ
బాధ్య అధికారులతో తనిఖీపై విమర్శలు

ప్రజాశక్తి - కడప ప్రతినిధి

పుట్లంపల్లి చెరువులో మట్టి తవ్వకాలపై విచారణకు రంగం సిద్ధమైంది. కొంతకాలంగా పుట్లంపల్లి, చెర్లోపల్లి, చెరువుల్లో ఇష్టారాజ్యంగా చేపట్టిన మట్టి తవ్వకాలపై కొందరు కోర్టును ఆశ్రయించిన సంగతి తెలిసిందే. మూడ్రోజుల కిందట మట్టిని అక్రమ రవాణాతో వెళ్తున్న ట్రాక్టర్‌ను ఢీకొన్న ఘటనలో ఇద్దరికి తీవ్ర గాయాలైన నేపథ్యంపై స్పందనలో ఓ వ్యక్తి ఇచ్చిన ఫిర్యాదు ఆధారంగా కలెక్టర్ స్పందించి రైతులకు సంబంధించిన పాస్‌పుస్తకాల ఆధారంగా మట్టి తవ్వకాలకు అనుమతి ఇచ్చారా, లేక ఇష్టారాజ్యంగా మట్టి తవ్వకాలకు అనుమతించారా, చెరువుల్లో మట్టి ఏ ప్రాంతంలో ఏఏ కొలతల ప్రమాణంలో మట్టి తవ్వకాలు చేపట్టారనే కోణంలో విచారించనున్నట్లు సమాచారం. కలెక్టర్ ఆదేశాల మేరకు ఇరిగేషన్, రెవెన్యూ, మైనింగ్ అధికారులు సంయుక్తంగా జాయింట్ ఇన్‌స్పెక్షన్‌కు ఆదేశాలు జారీ చేసినట్లు తెలిసింది. మూడు శాఖల ఉన్నతాధికారులు సంయుక్తంగా జాయిం ట్ ఇన్‌స్పెక్షన్ చేయనున్నారు. విచారణ అనంతరం నివేదికను అంద జేయనున్నట్లు తెలుస్తోంది. ఆరోపణలు ఎదుర్కొంటున్న ఇరిగేషన్, రెవెన్యూ శాఖలకు చెందిన ఉన్నతాధికారులే విచారణ చేయనున్న నేపథ్యంలో దొంగ చేతికే తాళాలు ఇచ్చేసిన చందంగా వ్యవహారం ఉందనే విమర్శ పెద్దఎత్తున వినిపిస్తోంది. సంయుక్త విచారణతో వాస్తవాలు వెలుగులోకి వచ్చే అవకాశాలు మృగ్యమనే విమర్శ పెద్ద ఎత్తున వినిపిస్తోంది. ఇప్పటికైనా కలెక్టర్ ఇతర శాఖలకు చెందిన ఉన్నతాధికారులను విచారణకు నియమిస్తే వాస్తవాలు వెలుగులోకి వచ్చే అవకాశం ఉంటుందనే వాదన వినిపిస్తోంది. పుట్లంపల్లి చెరువులో విచారణ సరే మిగిలిన మూడు చెరువుల్లోని మట్టి అక్రమ తరలింపు వ్యవహారాన్ని గాలికి వదిలేసినట్లేననే విమర్శ వినిపిస్తోంది.

ప్రయివేటీకరణను వ్యతిరేకిద్దాం

పోరాట స్ఫూర్తితో ముందుకు సాగాలి
సిఐటియు జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు

ప్రజాశక్తి - కడప అర్బన్

ప్రభుత్వ రంగ పరిశ్రమల ప్రయివేటీకరణను వ్యతిరేకిద్దామని, పోరాట స్ఫూర్తితో కార్మికులు ముందుకు సాగాలని సిఐటియు జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు శ్రీనివాసులురెడ్డి, మనోహర్ పిలుపు నిచ్చారు. మంగళవారం సిఐటియు జిల్లా కార్యాలయం వద్ద సిఐటియు ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సిఐటియు నినాదం వర్గ ఐక్యత, వర్గపోరాటం, కార్మిక వర్గ ఐక్యత, పోరాట దృక్పథంతో 1970లో సిఐటియు ఏర్పడిందని తెలిపారు. 1970లో రైల్వే కార్మికులు ఐక్యం చేసి 20 రోజుల సమ్మెతో ఆనాటి కేంద్రంలోని ఇందిరాగాంధీ ప్రభుత్వాన్ని గజగజలాడించిందని చెప్పారు. వర్గ పోరాటం లేకుండా ఎలాంటి మార్పులు తీసుకు రావడం సాధ్యం కాదని సిఐటియు విశ్వసిస్తుందని పేర్కొన్నారు. సిఐటియు ఏర్పడి 53 సంవత్సరాల సందర్భంగా లక్ష్యాలను, ఆశయాలను విస్తారంగా కార్మికుల సమస్యల మీద రాజీలేని పోరాటాలు నిర్వహిస్తున్నదన్నారు. దేశంలో కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యల మీద నిజాయితీగా, నిక్కసిగా పెద్ద ఎత్తున పోరాటం నిర్వహిస్తుందన్నారు. ఇప్పటివరకు కార్మికుల పక్షాన దాదాపు 26 దేశవ్యాప్త సమ్మెలు నిర్వహించిందని తెలిపారు. ముఖ్యంగా బిజెపి ప్రభుత్వం రాష్ట్రంలో ఉన్న వైసిపి ప్రభుత్వం రెండు కలిపి కాంట్రాక్టు ఉద్యోగులను, స్కీం వర్కర్లను అన్యాయానికి గురి చేస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇలాంటి పరిస్థితుల్లో సిఐటియు ఆవిర్భావ దినోత్సవ స్ఫూర్తితో కార్మిక వ్యతిరేక విధానాలు అవలంబిస్తున్న కేంద్ర -రాష్ట్ర ప్రభుత్వాలకు వ్యతిరేకంగా పెద్ద ఎత్తున ఉద్యమించాల్సిన అవసరం ఉందని తెలిపారు.


సిఐటియు జెండాను ఆవిష్కరిస్తున్న నాయకులు

కార్యక్రమంలో సిఐటియు జిల్లా కోశాధికారి బి.లక్ష్మీదేవి, నగర అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు చంద్రారెడ్డి, వెంకటసుబ్బయ్య, రైతు సంఘం జిల్లా కార్యదర్శి బి.దస్తగిరి రెడ్డి, మెడికల్ యూనియన్ రామాంజనేయులు రెడ్డి, కమిటీ సభ్యులు పాపిరెడ్డి, గోపి, ప్రభాకర్, విజయ్, ఆనంద్, ఓబులేసు, మస్తాన్, ఆదిరెడ్డి పాల్గొన్నారు. **పోరుమామిళ్ల టౌన్ :** స్థానిక సిఐటియు కార్యాలయ ఆవరణంలో కార్మికులు, నాయకులు సిఐటియు ఆవిర్భావం దినోత్సవం సందర్భంగా జెండాను ఆవిష్కరించారు. జిల్లా ఉపాధ్యక్షులు యన్.భైరవ ప్రసాద్ మాట్లాడుతూ సిఐటియు 53 సంవత్సరాలుగా కార్మికుల సమస్యల మీద రాజీలేని పోరాటాలు నిర్వహిస్తుందన్నారు. కార్యక్రమంలో సిఐటియు మండల కమిటీ సభ్యులు శ్రీనివాసులు, మధ్యాహ్నం భోజనం నాయకురాలు రంతున్నీసా, మాబు రత్నమయ్య, కె.రవి, గౌసియాభేగం, బీబీ, లూర్దుమేరి, కార్మికులు సిఐటియు నాయకులు ప్రజలు పాల్గొన్నారు.

అధికారంలోకొస్తే.. 'ఉక్కు' పరిశ్రమ

- మినీ మేనిఫెస్టోతో వైసిపిలో వణుకు
- జమ్మలమడుగు బహిరంగ సభలో నారా లోకేష్
- యువగళం సభకు పోటెత్తిన జనం


బహిరంగ సభలో మాట్లాడుతున్న నారా లోకేష్


బహిరంగ సభకు హాజరైన జన సందోహం

ప్రజాశక్తి-జమ్మలమడుగు రూరల్

అధికారంలోకి వస్తానే ఉక్కు పరిశ్రమను నిర్మిస్తామని టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ అన్నారు. యువగళం పేరుతో లోకేష్ చేపట్టిన పాదయాత్ర 111వ రోజుకు చేరుకుంది. మంగళవారం వైఎస్ఆర్ జిల్లా జమ్మలమడుగు విడిది కేంద్రం నుంచి పెద్దపసుపుల మోటు, సంజామల మోటు, కన్నెలూరు, ధర్మవరం, శేషారెడ్డిపల్లె, దేవగుడి విడిది కేంద్రం వరకూ పాదయాత్ర సాగింది. ఆయా ప్రాంతాల్లో ప్రజలతో మాటామంతి నిర్వహించారు. జమ్మల మడుగులో నిర్వహించిన బహిరంగ సభ నిర్వ హించారు. సభకు భారీ స్థాయిలో జనం పోటె త్తడంతో జమ్మలమడుగు జనసంద్రంగా మారింది. పాత బస్టాండ్ నుంచి సంజామల మోటు వరకు సభలో జనం పోటెత్తారు. జనాన్ని చూసిన లోకేష్ భూపేష్ లోకేష్‌ల జోడి అదిరిందని చెప్పడంతో ప్రజలు ఈలలు, కేకలు వేశారు. ఈ సందర్భంగా సభలో లోకేష్ మాట్లాడుతూ మహానాడులో మినీ మేనిఫెస్టోతో వైసిపిలో వణుకు మొదలైందన్నారు. మహానాడులో భవిష్యత్‌కు గ్యారెంటీ పేరుతో వచ్చిన సంక్షేమ కార్యక్రమాలను వివరించారు. జగన్ మోహన్‌రెడ్డి మోసగాడని ఎద్దేవా చేశారు. జగన్ రైతులు లేని రాజ్యం తెస్తున్నాడన్నారు. జగన్ ఉద్యోగస్తులను, టీచర్లను మద్యం దుకాణాల ముందు నిలబెట్టి అవ మానించాడన్నారు. బెంగు ళూరులో ప్యాలెస్, హైద రాబాద్‌లో ప్యాలెస్, తాడే పల్లి లో ప్యాలెస్, ఇడుపులపాయలో ప్యాలెస్, ఇప్పుడు వైజాగ్‌లో మరో ప్యాలెస్ కడుతున్నాడు ఇన్ని ప్యాలెస్‌లు ఉన్నవాడు పేదవాడా? అని ప్రశ్నిం చారు. మోసగాడు జగన్ ఫిట్టింగ్ అండ్ ఫిట్టింగ్ మాస్టర్ అని ఛలోక్తులు వేశారు. జగన్ ఏకంగా సొంత బాబాయ్‌నే లేపే శాడని, ఇప్పుడు సిబిఐ జగన్ అండ్ కో బండారం బయ టపెట్టిందన్నారు. రహస్య సాక్ష్యంతో వణికి పోయి జగన్ ఢిల్లీ పరిగెత్తి ఢిల్లీ పెద్దల కాళ్ళ పట్టు కున్నాడని తెలిపారు. బీసీలను, దళితులను, మైనారిటీ, రెడ్డి సామాజిక వర్గాన్ని జగన్ మోసం చేశాని వీరందరిని రక్షణగా టిడిపి ఉంటు ంద న్నారు. 2019 ఎన్నికల్లో జమ్మలమడుగు జాతకం మార్చేస్తాడని భారీ మెజారిటీతో మూలె సుధీర్ రెడ్డిని గెలిపిస్తే, సుధీర్‌రెడ్డి జాతకం మారింది కానీ జమ్మలమడుగు ప్రజల జాతకం మారలేదన్నారు. సుధీర్‌రెడ్డి ఇసుక దోపిడీ, గ్రావెల్ దోపిడీ, పరిశ్రమలు నుండి నెలనెలా కమిషన్, వెంచర్లు వేసే వారి దగ్గర కమిషన్లు, ఉద్యోగస్తుల ట్రాన్స్‌ఫర్లలో కమిషన్, ఆఖరికి చీప్‌గా చికెన్ షాపులు, మినరల్ వాటర్ ప్లాంట్ల దగ్గర కూడా కమిషన్లు వసూలు చేస్తూ యాక్టర్ సుధీర్ రెడ్డిగా వుండిపోయాడన్నారు. ఆయన డాక్టర్ సుధీర్ రెడ్డి కాదు యాక్టర్ సుధీర్ రెడ్డి అన్నారు. ఈయనను చూసి సోలార్ కంపెనీలు, గండికోట రోప్ వే కంపెనీ వారు పారిపోయారన్నారు. ప్రభుత్వం వచ్చిన వెంటనే స్టీల్ ప్లాంట్ కడతానని హామీ ఇచ్చారు. రెండు సార్లు శంకుస్థాపన చేసేదే తప్ప పని ముందుకు సాగడం లేదన్నారు. టిడిపి అధికారంలోకి వచ్చిన వెంటనే స్టీల్ ప్లాంట్ పూర్తి చేస్తాం. ఆర్‌టిపిపిలో కార్మికులను రెగ్యులరైజ్ చేస్తామని హామీ ఇచ్చారు. జీతాలు పెంచుతాం అని హామీ ఇచ్చారు. గండికోటను పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేసింది టిడిపి అన్నారు. కొండాపురం మండలంలోని గండికోట పునరావాస కాలనీల్లో మౌలిక వసతులు కల్పించిన వారికి పరిహారం అందిస్తామన్నారు. జమ్మలమడుగులో లోకేష్ భూపేష్ జోడీ అదరహో అని లోకేష్ అన్నారు. భూపేష్‌రెడ్డిని గెలిపించి అసెంబ్లీకి పంపిస్తే టిడిపి పార్టీకి గిఫ్ట్‌గా ఇవ్వాలని కోరుతున్నాన్నన్నారు.

అండగా ఉంటా ఎమ్మెల్యేగా అవకాశం ఇవ్వండి

నియోజకవర్గ ప్రజలకు అండగా ఉండి కాపాడుకుంటానని ఎమ్మెల్యేగా గెలిపించి అవకాశం ఇవ్వాలని టిడిపి ఇన్‌చార్జి భూపేష్‌రెడ్డి అన్నారు. నియోజకవర్గ సమస్యలను లోకేష్ దృష్టికి తెచ్చారు. ప్రజా సంక్షేమమే ధ్యేయంగా ముందుకు వెళ్ళామని కోరారు. నియోజకవర్గంలో దేవగుడి కుటుంబం తప్ప మరొకరు అభివృద్ధి చేయలేదని అభివృద్ధి అంటేనే దేవగుడి కుటుంబమని సభ ముఖంగా తెలిపారు. కార్యక్రమంలో దేవగుడి శివనాథరెడ్డి, రామగోపాల్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్సీలు దేవగుడి నారాయణరెడ్డి, బిటెక్ రవి, పొలిట్‌బ్యూరో సభ్యులు శ్రీనివాసరెడ్డి, టిడిపి పార్లమెంట్ అధ్యక్షులు లింగారెడ్డి, టిడిపి నాయకులు సురేష్‌బాబు, నియోజకవర్గంలోని నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

90 శాతం హామీలు అమలు : డిప్యూటీ సిఎం

కడప : నాలుగేళ్ల వైసిపి పాలనలో ఇచ్చిన హామీలలో 90 శాతం అమలు చేసిన ఘనత ముఖ్యమంత్రి జగన్‌కే దక్కుతుందని ఉపముఖ్యమంత్రి అంజాద్ భాష, వైసిపి జిల్లా అధ్యక్షులు, నగర మేయర్ సురేష్ బాబు, మైదుకూరు ఎమ్మెల్యే రఘురామిరెడ్డి అన్నారు. ముఖ్యమంత్రిగా వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రమాణ స్వీకారం చేసి నాలుగేళ్లు పూర్తయిన సందర్భంగా కడప నగరంలో వైసిపి ఆధ్వర్యంలో పలు కార్యక్రమాలు నిర్వహించారు. హెడ్ పోస్ట్ ఆఫీస్ వద్ద ఉన్న వైఎస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి వారు పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం అక్కడ అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. తర్వాత వైసిపి జిల్లా పార్టీ కార్యాలయంలో పెద్ద సంఖ్యలో హాజరైన వైసీపీ శ్రేణుల సమక్షంలో భారీ కేక్ కటింగ్ చేశారు. కార్యక్రమంలో సోషల్ వెల్ఫేర్ బోర్డు చైర్మన్ పోలీసు అనిల్ కుమార్, డిప్యూటీ మేయర్ నిత్యానంద రెడ్డి, వైసీపీ రాష్ట్ర కార్యదర్శి అఫ్జల్‌ఖాన్, నగర అధ్యక్షులు సుబ్బారెడ్డి, నాయకులు వినోద్ కుమార్, షఫీ, జయచంద్రారెడ్డి, రత్నకుమారి, పత్తి రాజేశ్వరి, సమరనాథరెడ్డి, ఎన్నారై తోట కృష్ణ, లక్ష్మయ్య, వైసిపి నాయకులు, అభిమానులు, మహిళా నాయకులు పాల్గొన్నారు.

ప్రజా ఉద్యమం నిర్మించాలి : సిపిఎం

కడప అర్బన్ : మోడీ కాషాయ కూటమిని దించడానికి ప్రజా ఉద్యమం నిర్మించాలని, సంఘ పరివార్ శక్తులు ప్రజా శాంతికి హాని కలిగిస్తున్నాయని సిపిఎం జిల్లా కార్యదర్శి జి.చంద్రశేఖర్ అన్నారు. మంగళవారం యుటిఎఫ్ భవనలో సిపిఎం కడప నగర కమిటీ సభ్యులు ఎస్.జమీల అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జి.చంద్రశేఖర్ మాట్లాడుతూ దేశంలోని ఆదివాసి, ముస్లిం, క్రిస్టియన్ ఇతర మైనారిటీ ప్రజలను కాంధీసీకులుగా మార్చాలని ప్రయత్నిస్తున్నారని పేర్కొన్నారు. దేశంలోని అడవుల్లో ఉన్న విలువైన ఖనిజ సంపదను స్వదేశీ, విదేశీ కార్పొరేట్ సంస్థలకు కట్టబెట్టడానికి గిరిజన గూడెలను బలవంతంగా ఖాళీ చేస్తున్నారని తెలిపారు. రాష్ట్రంలో వైసిపి కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ఆడమనినట్లుగా ఆడుతోందని విమర్శించారు. 2024 ఎన్నికల్లో బిజెపి కాషాయ కూటమికి సహకరించే పార్టీలను దేశంలో ఓడించాల్సిన బాధ్యత ప్రజలపై ఉందన్నారు. బిజెపి కాషాయకూటమి హిందుత్వ ఫ్యాసిస్టు నియంతత్వ పోకడలతో ముందుకు సాగుతోందని, ఇది దేశ సమైక్యత, సమగ్రతలకు, ప్రజల శాంతి భద్రతలకు, భారత లౌకిక రాజ్యాంగానికి విఘాతం కలిగిస్తుందని అన్నారు. సమావేశంలో నగర కమిటీ కార్యదర్శి ఎ.రామ్మోహన్, నగర కమిటీ సభ్యులు పి.చంద్రారెడ్డి, బి.ఓబులేసు, ఫరూక్ హుస్సేన్, సుబ్బయ్య, షకీలా, నాయక్ సిపిఎం సభ్యులు, సానుభూతిపరులు పాల్గొన్నారు.

వెంకట సుబ్బమ్మకు అఫ్జల్‌ఖాన్ పరామర్శ

కడప : కంటికి ఆపరేషన్ చేయించుకుని ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్న వైసిపి నగర మహిళా అధ్యక్షురాలు తెలుగు పులి వెంకటసుబ్బమ్మను మంగళవారం వైసీపీ రాష్ట్ర కార్యదర్శి అఫ్జల్ ఖాన్ ఆమె ఇంటికి వెళ్లి పరామర్శించారు. ఆరోగ్య విషయాలు అడిగి తెలుసుకున్నారు. త్వరగా కోలుకొని పార్టీ కార్యక్రమాల్లో తిరిగి చురుగ్గా పాల్గొనాలని ఆకాంక్షించారు.

టిడిపి వ్యాఖ్యలు హాస్యాస్పదం

కడప : వై.ఎస్. జగన్మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రి అయిన తరువాత ఎన్ఆర్ఐల సమస్యలు పట్టించుకోవడం లేదని టిడిపి నాయకులు అనడం హాస్యాస్పదంగా ఉందని కువైట్ వైసిపి కన్వీనర్ ముమ్మడి బాలిరెడ్డి, కో- కన్వీనర్లు గోవిందు నాగరాజు, ఎం.వి. నరసారెడ్డి, ఎపి ఎన్ఆర్‌టిఎస్ డైరెక్టర్ బి.హెచ్ ఇలియాస్ అన్నారు. రెండేళ్ల తరువాత తర్వాత కువైట్ వచ్చిన ఎపి ఎన్ఆర్‌టిఎస్ డైరెక్టర్‌కు కువైట్ వైసిపి మైనారిటీ నాయకులు షేక్ రహమతుల్లా, జగన్ యూత్ ఫోర్స్ అధ్యక్షుడు లక్ష్మీప్రసాద్ యాదవ్, ఆత్మీయ విందు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎన్ఆర్‌టిఎస్ కువైట్ రీజినల్ కో-ఆర్డినేటర్ న్యాయని మహేష్ రెడ్డి మాట్లాడుతూ చైర్మన్ మేడపాటి వెంకట్, డైరెక్టర్ ఇలియాస్ ఆశీస్సులతో కువైట్ కమిటీ సభ్యుల సహకారంతో ఇతర దేశాల కన్నా కువైట్ లో ఉన్న తెలుగు వారి సమస్యలను పరిష్కరిస్తున్నామని చెప్పారు. కార్యక్రమంలో వైసిపి కువైట్ గవర్నింగ్ కౌన్సిల్ సభ్యుడు మన్నూరు చంద్రశేఖర్ రెడ్డి, యూత్ ఇన్‌ఛార్జి మర్రి కళ్యాణ్, బిసి విభాగం ఇన్చార్జి రమణయాదవ్, సలహాదారులు నాగిరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి, ఆబూతురాబ్, మీడియా ఇన్‌ఛార్జి పి. సురేష్ రెడ్డి, యాదవ సోదరులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న ఎన్ఆర్ టిఎస్ నాయకులు

మున్సిపల్ కార్మికుల సమస్యలపై ధర్నా

ప్రజాశక్తి - కడప అర్బన్


మున్సిపల్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని సిఐటియు జిల్లా అధ్యక్షులు శ్రీనివాసులురెడ్డి డిమాండ్ చేశారు. మంగళవారం ఎపి మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో కార్పొరేషన్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పారిశుధ్య సిబ్బంది కార్మికుల వార్డులు మార్చడం సమంజసం కాదని పేర్కొన్నారు. కమిషనర్ పేరు చెప్పి బెదిరింపు దోరణికి పాల్పడడం దారుణమని చెప్పారు. డిప్యూటీ మేయర్ భర్త జమాల్ బాష ప్రయివేట్ ఆసుపత్రి బిల్డింగ్ నిర్మాణానికి పారిశుధ్య కార్మికులను ఉపయోగించడం గర్హనీయమని తెలిపారు. డిప్యూటీ మేయర్ భర్తపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరారు. లేని పక్షంలో ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. ఫెడరేషన్ నాయకులు తిరుపాల్, సుంకర రవి మాట్లాడుతూ కార్మికులకు అండగా ఉంటామని తెలిపారు. కార్యక్రమంలో నాయకులు శ్రీరాం, శ్రీధర్‌బాబు, కిరణ్, కుమార్, శివ, శీను, మహిళా కార్మికులు ధరణి, పెంచలమ్మ, పెద్దమ్మి అక్క, కొండమ్మ, సాయమ్మ, ఉద్యోగులు, కార్మికులు పాల్గొన్నారు.


కార్మికులనుద్దేశించి మాట్లాడుతున్న నాయకులు

రాష్ట్ర అభివృద్ధి శూన్యం

ప్రజాశక్తి - కడప

నాలుగేళ్ల వైసిపి పెత్తందారుల కబంధహస్తాల్లో రాష్ట్ర అభివృద్ధి శూన్యమని టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి వికాస్ హరికృష్ణ, రాష్ట్ర మైనార్టీ ఉపాధ్యక్షులు జిలానిబాష అన్నారు. మంగళవారం స్థానిక పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. రాష్ట్రంలో ఎటువంటి అభివృద్ధి జరగలేదని, మౌలిక సదుపాయాల కల్పనలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని, పోలీస్ యంత్రాంగాన్ని అడ్డుపెట్టుకొని నలుగురు పెత్తందారులు రాష్ట్రాన్ని దోచుకుంటున్నారని విమర్శించారు. పేదలు పన్నులు చెల్లించలేక, కరెంట్ బిల్లులు చెత్త పనులు కట్టలేక విలవిల లాడుతున్నారని, ఇదేనా ప్రజా సంక్షేమం అని ప్రశ్నించారు. నాలుగేళ్లల్లో ఒక కొత్త కంపెనీలు రాకపోగా, ఉన్న కంపెనీలు పక్క రాష్ట్రాలకు తరలి పోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. కడప స్టీల్ ప్లాంట్ ఇప్పటికి మూడుసార్లు ప్రారంభోత్సవానికి నోచుకున్న ఇంతవరకు ఎటువంటి పనులు జరగలేదని వాపోయారు. నాలుగేళ్ల వైసిపి పాలనపై శ్వేతపత్రం విడుదల చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో 22 డివిజన్ ఇన్‌ఛార్జి శ్రీనివాసులు పాల్గొన్నారు.


సమావేశంలో మాట్లాడుతున్న వికాస్ హరికృష్ణ

యువజన కాంగ్రెస్ జిల్లా ఆర్‌టిఐ చైర్మన్‌గా నరసింహులు

ప్రజాశక్తి - కడప

యువజన కాంగ్రెస్ జిల్లా ఆర్‌టిరిఐ చైర్మన్‌గా మామిళ్ల నరసిం హులు నియమితులయ్యారు. మంగళవారం జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాల యంలో నియామక పత్రాన్ని యువజన కాంగ్రెస్ రాష్ట్ర ఆర్టిఐ వైస్ చైర్మన్ షేక్ అమిర్‌బాష, కాంగ్రెస్ నగర అధ్యక్షులు వై. విష్ణు ప్రీతం రెడ్డి చేతుల మీదుగా అందుకున్నారు. ఈ సందర్భంగా మామిళ్ళ నరసింహులు మాట్లాడుతూ యువజన కాంగ్రెస్ జిల్లా ఆర్టిఐ చైర్మన్‌గా తన నియామకానికి సహక రించిన వారికి ధన్యవాదాలు తెలుపుతున్నట్లు చెప్పారు. పార్టీ కోసం నిరంతరం కష్టపడి పనిచేసి రాహుల్ గాంధీని ప్రధానమంత్రిగా చేయడమే తన లక్ష్యమని చెప్పారు. కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి చీకటి చార్లెస్, మానవ హక్కుల సం ఘం జిల్లా అధ్యక్షుడు పాలగిరి శివ, లేబర్ సెల్ జిల్లా అధ్యక్షుడు, చెప్పలి పుల్ల య్య, ఎన్ఎస్‌యుఐ జిల్లా అధ్యక్షులు మామిళ్ల బాబు, సుబ్బారెడ్డి పాల్గొన్నారు.


నియామక పత్రాన్ని అందుకుంటున్న నరసింహులు

ఆర్ఎస్ఎస్, భజరంగదళ్‌ను నిషేధించాలి : కాంగ్రెస్

కడప : రాజస్థాన్ రాష్ట్రంలోని కోట అనే జిల్లా కేంద్రంలో ఇటీవల సౌదీ అరేబియాకు హజ్ యాత్రకు బయలుదేరిన యాత్రకులపై పాశవీకంగా దాడి చేసిన రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్, భజరంగ్ దళ్‌లను వెంటనే నిషేధించాలని ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ మైనార్టీ సెల్ ఉపాధ్యక్షుడు పఠాన్ మహమ్మద్ అలీ ఖాన్ రాజస్థాన్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కడప జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో రాజస్థాన్ ముఖ్యమంత్రి అశోక్ గెహ్లాట్‌కు రాసిన లేఖను విడుదల చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సౌదీ అరేబియాలోని అత్యంత పవిత్ర ప్రదేశమైన మక్కాకు హజ్ యాత్ర నిమిత్తం రాజస్థాన్ నుంచి బయ లుదేరిన హజ్ యాత్రికుల రెండు బస్సులపై ఆర్ఎస్ఎస్ , బజరంగ్‌దళ్ గూండాలు అమానుషంగా దాడి చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. వృద్ధులు ,మహిళలు పిల్లల పై రాడ్లు, కర్రలతో దాడి చేసి తీవ్ర గాయాల పాలు చేశారని వాపోయారు. ఈ ఏడాది చివర్లో రాజస్థాన్ రాష్ట్ర శాసనసభ ఎన్నికలు జరగనున్న దృష్ట్యా హిందూ ముస్లిముల మధ్య చిచ్చు పెట్టి ఎన్నికల్లో లబ్ధి పొందడానికి ఆర్ఎస్ఎస్ గుండాలు ఇలాంటి దాడులకు ప్రయత్నిస్తున్నాయని విమర్శించారు. రాజస్థాన్ ప్రభుత్వం వెంటనే మతవిద్వే శాలకు పాల్పడుతున్న ఆర్ఎస్ఎస్, భజరంగ్‌దళ్ సంస్థలను నిషేధించాలని డిమాండ్ చేశారు. సమావేశంలో జిల్లా కాంగ్రెస్ కమిటీ ప్రధాన కార్యదర్శి ప్రసాద్ గౌడ్, జిల్లా బీసీ సెల్ కన్వీనర్ కుళ్లాయప్ప పాల్గొన్నారు.

ప్రజా మేనిఫెస్టో : టిడిపి

ప్రజాశక్తి - కడప అర్బన్

టిడిపి అధినేత చంద్రబాబు నాయుడు ప్రజా మేనిఫెస్టో విడుదల చేశారని ఆ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి మన్నూరు అక్బర్ అన్నారు. మంగళవారం పాత బస్టాండ్ సమీపంలోని కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంక్షేమం, అభివృద్ధి, ఐటి అభివృద్ధి, సంపద తయారీ, పరిశ్రమలు, ఉద్యోగాల కల్పనే ధ్యేయంగా మొదటి విడత ప్రజా మేనిఫెస్టో విడుదల చేశారని పేర్కొన్నారు. సంక్షేమ చేయాలంటే సంపద సృష్టించాలన్నారు. ఆ శక్తి చంద్రబాబుకు మాత్రమే ఉందని స్పష్టం చేశారు. టిడిపిని అధికారంలోకి తెచ్చేందుకు ప్రతి ఒక్కరూ కష్టపడి పని చేయాలని పిలుపు నిచ్చారు. సమావేశంలో మైనార్టీ రాష్ట్ర కార్యదర్శి జి.నజీర్, నాయకులు అబ్దుల్ సలాం, మౌలా, హుస్సేన్ పాల్గొన్నారు.


మాట్లాడుతున్న మన్నూరు అక్బర్

ఉద్యోగుల సమస్యలు తక్షణమే పరిష్కరించాలి

కడప అర్బన్ : రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగుల ఆర్థిక, ఆర్థికేతర సమస్యలు తక్షణమే పరిష్కరించాలని ఎపి జెఎసి అమరావతి జిల్లా చైర్మన్ జీవన్ చంద్రశేఖర్, ప్రధాన కార్యదర్శి కృష్ణకుమార్, వైస్ చైర్మన్ పురుషోత్తం డిమాండ్ చేశారు. మంగళవారం కలెక్టరేట్ ఎదుట నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉద్యోగులు సొంత అవసరాలకు దాచుకున్న డబ్బులు చెల్లించకపోవడం దారుణమని పేర్కొన్నారు. 11వ పిఆర్‌సిలో పొందుపరచిన స్కేల్స్‌ని వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. చనిపోయిన ఉద్యోగుల కుటుంబ సభ్యులు అందరికీ ఉద్యోగ అవకాశాలు కల్పించడం లేదని తెలిపారు. ప్రభుత్వానికి నష్టం కలిగించే అద్దెవాహనాల వ్యవస్థను తొలగించి ప్రభుత్వమే కొత్తవాహనాలు కొనుగోలు చేయాలని కోరారు.

విద్యుత్ కోతలు నివారించాలి

కడప అర్బన్ : నగరంలో విద్యుత్ కోతలను నివారించాలని సంఘ సేవకులు సయ్యద్ సలావుద్దీన్ కోరారు. మంగళవారం ఎపిఎస్‌పిడిసిఎల్ డిఇఇ చాంద్ బాషకు వినతి పత్రం అంద జేశారు. ఈ సందర్భంగా సలావుద్దీన్ మాట్లాడుతూ విద్యుత్ కోతలు అధికమవుతున్నాయని పేర్కొన్నారు. వేసవి కావడంతో ప్రజలు చాలా ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. విద్యుత్ కోతలు లేకుండా చూడాలని కోరారు. విద్యుత్ అంతరాయాన్ని నివారిస్తామని డిఇఇ హామీ ఇచ్చారు.


డిఇఇకి వినతి పత్రం అందజేస్తున్న సలావుద్దీన్

సామర్థ్యాల పెంపుతోనే సంఘాలు బలోపేతం

కడప : మెప్మా ఆర్‌పిల నైపుణ్య సామర్థ్యాల పెంపుతోనే స్వయం సహాయక సంఘాలు బలోపేతం అవుతాయని మెప్మా ప్రాజెక్ట్ డైరెక్టర్ వై. సురేష్ రెడ్డి పేర్కొన్నారు. పట్టణ పేదరిక నిర్మూల సంస్థ (మెప్మా) ఆధ్వర్యంలో మంగళవారం కడప మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని స్లం లెవెల్ సమాఖ్యల రీసోర్స్ పర్సన్స్ కు స్థానిక స్మిత్ రోడ్డు లోని నిహార్ స్కిల్ ఎడ్యుకేషన్ సంస్థలో జిల్లా స్థాయి రెసిడెన్షియల్ శిక్షణ ముగింపు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మెప్మా పీడి వై. సురేష్ రెడ్డి మాట్లాడుతూ సమాఖ్య ఆర్‌పిలు శిక్షణా కార్యక్రమాల ద్వారా నైపుణ్యాలు, సామర్థ్యాలను పెంచుకుని సంఘాలను బలోపేతం చేయాలన్నారు. అనంతరం శిక్షణ తరగతులు పూర్తి చేసుకున్న 645 మంది ఆర్‌పిలకు కంప్లీషన్ సర్టిఫికెట్లు, శిక్షణకు సంబంధించిన మెటిరియల్ ను మెప్మా పీడీ చేతుల మీదుగా పంపిణీ చేశారు.

పిల్లలు కాదు పిడుగులు

పోరుమామిళ్ల టౌన్ : మండలంలోని రామాయపల్లె ఎంపిపి పాఠశాల చిన్నారులు పిల్లలు కాదు పిడుగులని, వారు చదువుతో పాటు సంస్కృతీ, సంప్రదాయాలకు పెద్దపీట వేస్తూ ఆటలు, పాటలు అభినయ గేయాలు ఏకపాత్రాభినయాలు, జానపదగేయాలు, పద్యాలు సూక్తులు, సుభాషితాలు, ఇలా అన్నిటిని తర్ఫిదు పొంది పిడుగులుగా తయారయ్యారు అని ప్రధానోపాధ్యాయులు తుపాకుల శ్రీనివాసులు అన్నారు.మంగళవారం స్థానిక గ్రంథాలయంలో లైబ్రరియన్ ఆఫ్రిది ఆధ్వర్యంలో చిన్నారులచే సాంస్కృతిక కార్యక్రమాలను ప్రదర్శించారు. ఈ సందర్భంగా లైబ్రరియన్ ఆఫ్రిది మాట్లాడుతూ రామాయపల్లె చిన్నారులు ముందంజలో ఉన్నారని కొనియాడారు. కార్యక్రమంలో రాష్ట్ర పతి అవార్డు గ్రహీత దాదాపీర్, జెవివి ఖాసీమ్ వల్లి,పెన్షనర్స్ అసోషియేషన్ అధ్యక్షులుగురుమూర్తి పాల్గొన్నారు.

కాపులకు 'కొడాలి' క్షమాపణ చెప్పాలి

కడప అర్బన్ : వైసిపి ఎంఎల్ఎ కొడాలి నాని కాపు, బలిజలపై చేసిన అనుచిత వ్యాఖ్యలకు క్షమాపణ చెప్పాలని బలిసంఘం నాయకులు హరిప్రసాద్, నాగరాజు డిమాండ్ చేశారు. మంగళవారం హరిటవర్స్‌లో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాపు, బలిజల సహకారంతోనే నాని రాజకీయ జీవితం నడుస్తుందని పేర్కొన్నారు. కాపు ఎంఎ ల్ఎలు నోరు మెదపకపోవడం దుర్మార్గమని తెలిపారు. కొడాలిని పార్టీ నుంచి సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. సమావేశంలో బలిజ సంఘం నాయ కులు గంధం మోహన్, తోట రామచంద్రయ్య, గంధం ప్రసాద్, దండు సుబ్బ రాయుడు, జింక శ్రీనివాసులు, కొత్తపల్లి వెంకటయ్య, ఆకుల చలపతి పాల్గొన్నారు.

రాజదండం.. ప్రజాస్వామ్యానికి భంగం

కడప : పార్లమెంటులో రాజదండం ప్రతిష్టించడం ప్రజాస్వామ్యానికి భంగం అని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్. ఏ.సత్తార్ పేర్కొన్నారు. నూతన పార్లమెంటు భవన ప్రారంభానికి గిరిజన మహిళ అయినా ద్రౌపతిని పిలవకుండా అవమానానికి గురిచేశారని పేర్కొన్నారు.. ఈ విషయాన్ని పక్కదోవ పట్టించేందుకు సింగోల్ రాజదండం విషయం ముందుకు తీసుకువచ్చారు అని తెలిపారు. భారత ప్రజాస్వామ్య సౌధం అయిన పార్లమెంటు భవనంలో సింగల్ రాజదండం ప్రతిష్ట చేశారు అని పేర్కొన్నారు. రాచరిక పరిపాలన అవశేషాన్ని పార్లమెంటులో పెట్టారు అని తెలిపారు. సాధువులతో సన్యాసులతో లౌకిక ప్రజాస్వామ్య పార్లమెంటు భవనాన్ని నింపివేయడం చాలా దురదృష్టకరమన్నారు.

పర్యావరణం పట్ల అవగాహన

పోరుమామిళ్ల టౌన్ : ఉపాధి కూలీలకు మంగళవారం పర్యావరణంపై అవగాహన కార్యక్రమాన్ని ఫారెస్ట్ రేంజ్ అధికారి వెంకటరమణారెడ్డి, సెక్షన్ అధికారి కృష్ణ ఆధ్వర్యంలో నిర్వహించారు. మండలంలోని కాలువకట్ట, ఇందిరానగర్‌లో చేస్తున్న జరుగుతున్న ఉపాధి పనుల వద్దకు వెళ్లి కూలీలకు ప్లాస్టిక్ కవర్లు, బాటిళ్లు, పేపర్లు వాడకం వల్ల కలిగే అనర్థాలను వివరించారు. చెత్తను తడి, పొడిగా వేరు చేసి ప్రాంగణాలను శుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. కార్యక్రమంలో బీట్ అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

ముఖ్యమంత్రి సహాయ నిధి పంపిణీ

కడప : ఉపముఖ్యమంత్రి ప్రత్యేక చొరవతో నగరానికి చెందిన బర్రె వెముకల మనుదీప్ అనే బాలుడు ఆరోగ్యం కోసం ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి మంజూరైన నగదును బాధిత కుటుంబానికి మంగళవారం పంపిణీ చేశారు. నకాష్ వీధికి చెందిన బాలుడు శస్త్ర చికిత్సల కోసం వెంటనే స్పందించిన ఉమ ముఖ్యమంత్రి సిఎం సహాయ నిధి ద్వారా రూ.17,50,000 మంజూరు చేస్తూ ఎల్.సి. మంజూరు పత్రాన్ని అందజేశారు.

అభివృద్ధి పనుల్లో వేగం పెంచాలి

- సమీక్ష సమావేశంలో కలెక్టర్ విజయ్‌రామరాజు

ప్రజాశక్తి - పులివెందుల టౌన్

పులివెందుల పట్టణంలో జరుగుతున్న అభివృద్ధి పనుల్లో వేగం పెంచాలని కలెక్టర్ విజయ్‌రామరాజు సూచించారు. ఆ పనులను మంగళ వారం ఆయన పరిశీలించారు. అనంతరం స్థానిక ఆర్అండ్‌బి అతిథిగృహంలో ఏర్పాటు చేసిన అధికారులు, కాంట్రాక్టర్ల సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం నిర్ణయించిన గడువులోపు పనులు పూర్తి కావాలన్నారు. దీన్ని దృష్టిలో పెట్టుకుని పనుల్లో వేగం పెంచాలని ఆదేశించారు. పనుల పురోగతిపై అధికారులను అడిగి తెలుసుకున్నారు. పనులు ఆలస్యంగా జరుగుతున్నాయని తెలిపారు. అంతేకాక నాణ్యత లోపిస్తోందని కలెక్టర్ అస హనం వ్యక్తం చేశారు. నాణ్యత లోపిస్తే చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చ రించారు కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ గణేష్‌కుమార్, పాడా ఒఎస్‌డి అనిల కుమార్‌రెడ్డి, ఆర్‌డిఒ వెంకటేష్, మున్సిపల్ ఇన్‌ఛార్జి వైఎస్ మనోహర్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ నరసింహారెడ్డి, అన్ని శాఖల అధికారులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ జిల్లా కార్యదర్శిగా 'బాలం' నియామకం

ప్రజాశక్తి - వేంపల్లె

వేంపల్లెలోని సంఘం వీధికి చెందిన బాలం సుబ్బరాయుడును కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శిగా నియమిస్తూ పిసిసి మీడియా చైర్మన్ తులసిరెడ్డి ఆదేశాలు జారీ చేశారు. ఆ మేరకు మంగళవారం వేంపల్లెలో సుబ్బరాయుడుకు నియామక పత్రాన్ని తులసిరెడ్డి అందజేశారు. కాంగ్రెసు పార్టీకి చేసిన సేవలను గుర్తించి జిల్లా కార్యదర్శిగా తనను నియమించడం సంతోషకరంగా ఉందని బాలం సుబ్బరాయుడు తెలిపారు. పార్టీ కోసం పని చేసేందుకు మరింత బాధ్యత పెరిగినట్లు చెప్పారు. తనకు పదవి వచ్చేందుకు కృషి చేసిన తులసిరెడ్డికి, పిసిసి అధ్యక్షులు గిడుగు రుద్రరాజుకు, జిల్లా కాంగ్రెస్ నాయకులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

టిడిపి చేసిన అభివృద్ధి ఏంటో చెప్పాలి

ప్రజాశక్తి - ప్రొద్దుటూరు

2014-19 కాలంలో టిడిపి హయాంలో పెద్దాయన నంద్యాల వరదరాజులరెడ్డి ప్రొద్దుటూరుకు చేసిన అభివృద్ధి ఏంటో చెప్పాలని మున్సిపల్ వైస్ చైర్మన్ బంగారెడ్డి కోరారు. స్థానిక మున్సిపల్ కార్యాలయంలో మంగళ వారం విలేకరులతో ఆయన మాట్లాడుతూ.. తామెక్కడా లోకేష్ పాదయాత్రను అడ్డు కోలేదని తెలిపారు. ఈ నాలుగేళ్ల కాలంలో తాము ప్రొద్దుటూరుకు చేసిన అభివృద్ధిని తెలుపుతూ ఫ్లెక్సీలను ఏర్పాటు చేస్తుంటే ఒక్కరైనా మాట్లా డడం తగదన్నారు. సమావేశంలో కౌన్సిలర్ గరిసపాటి లక్ష్మీదేవి పాల్గొన్నారు.

సంక్షోభంలో సంక్షేమం : పిసిసి

ప్రజాశక్తి - వేంపల్లె

వైసిపి పాలన నాలుగేళ్లలో సంక్షేమం అనేది సంక్షోభంలో పడిపోయిందని పిసిసి మీడియా చైర్మన్ తులసిరెడ్డి తెలిపారు. మంగళవారం వేంపల్లెలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ వైసిపి పాలన గురించి ఒక ముక్కలో చెప్పాలంటే రాక్షస పాలన లేక ప్రజా కంటక పాలనగా చెప్పవచ్చన్నారు. వ్యవసాయ ప్రధానమైన రాష్ట్రంలో వ్యవసాయ, సాగునీటి రంగాలను పూర్తిగా నిర్లక్ష్యం చేశారన్నారు. దీని పర్యవసానంగా రైతులు, కౌలురైతుల ఆత్మహత్యలు పెరిగినట్లు చెప్పారు. భూమి, ఇసుక, మద్యం, గనులు, ఎర్రచందనం, ఎర్రమట్టి, బియ్యం మాఫియా రాజ్యమేలుతున్నట్లు విమర్శించారు. రాష్ట్రంలో గన్ కల్చర్, గంజాయి కల్చర్ పెరిగిపోయినట్లు తెలిపారు. నాలుగేళ్ల కిందట రావాలి జగన్, కావాలి జగన్ అన్న ప్రజలే నేడు పోవాలి జగన్, వద్దు జగన్ అంటున్నారని అన్నారు. రాష్ట్ర భవిష్యత్తు కాంగ్రెస్‌తో సాధ్యమన్నారు. వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి ప్రజలు పట్టం కట్టాలని ఆయన కోరారు.

నేడు ఖాజీపేట మండల సర్వసభ్య సమావేశం

ప్రజాశక్తి - ఖాజీపేట

స్థానిక ఎంపిడిఒ కార్యాలయ సభా భవనంలో బుధవారం ఉదయం మండల పరిషత్ సర్వసభ్య సమావేశం నిర్వహిస్తున్నట్లు ఇఒపిఆర్‌డి వెంకటసుబ్బారెడ్డి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే ఎస్.రఘురామిరెడ్డి హాజరవుతున్నారు. సమావేశానికి ప్రజా ప్రతినిధులు, అధికారులు తప్పక హాజరుకావాలన్నారు.

ఉత్తమ వాలంటీర్లకు సన్మానం

స్థానిక టీచర్స్ కాలనీలోని షాదీఖానా మందిరంలో ఉత్తమ సేవలందించిన వాలంటీర్లకు బుధవారం సన్మాన కార్యక్రమం ఏర్పాటు చేసినట్లు ఎంపిపి జాకీర్ సిద్దిక్ మంగళవారం తెలిపారు. కార్యక్రమానికి ఎమ్మెల్యే శెట్టిపల్లె రఘురామిరెడ్డి ముఖ్యఅతిథిగా హాజరవుతారన్నారు.

మీకోసం సేవా సంస్థకు విశిష్ట పురస్కారం

ఖాజీపేట : అప్పనపల్లెకు చెందిన మీ కోసం స్వచ్ఛంద సేవా సంస్థ అధ్యక్షుడు పుల్లగూర విష్ణువర్ధన్‌కు ఉత్తమ సేవా పురస్కారం దక్కింది. మహాత్మ జ్యోతిరావ్ పూలే పురస్కారం-2023 మీ కోసం సేవా సంస్థకు లభించింది. భారతదేశ వ్యాప్తంగా సామాజిక రంగంలో సేవలు అందించిన ప్రముఖ స్వచ్ఛంద సేవా సంస్థల ప్రతినిధులకు ఆంధ్ర అసోసియేషన్, న్యూ ఢిల్లీ వారి ఆధ్వర్యంలో వివిధ సేవా రంగాల్లో నిస్వార్థ సేవలు చేసిన స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులకు సేవా పురస్కారాలకు వంద సంస్థలు ఎంపిక చేసినట్లు విష్ణువర్ధన్ తెలిపారు. పురస్కారాన్ని భారత కేంద్రీయ వాణిజ్య పన్నుల శాఖ కమిషనర్ ప్రీతి హరిత్, ఇన్‌కమ్ ట్యాక్స్ డిప్యూటీ డైరెక్టర్ అమిత్, ఇన్ స్పెక్టర్ జితేంద్ర, సూప రింటెండెంట్ నాగేశ్వరరావు చేతుల మీదుగా పి. విష్ణువర్ధన్ అందుకున్నారు.

పిడుగుపాటుకు ఆరు గేదెలు మృతి

ప్రజాశక్తి - పులివెందుల టౌన్



వేముల మండలంలోని బెస్తవారిపల్లె గ్రామంలో మంగళవారం సాయంత్రం పిడుగుపాటుకు ఆరు గేదెలు మృతి చెందాయి. గ్రామానికి చెందిన గాండ్లపెంట బాబు తన ఇంటి బయట ఉన్న వేప చెట్టు కింద గేదెలు కట్టేశారు. మెరుపులు, ఉరుములు రావడంతో పిడుగుపడి అక్కడికక్కడే గేదెలు చనిపోయాయని బాధితుడు విలపించాడు. దాదాపు రూ.4లక్షలు నష్టం వాటిల్లిందని వాపోయాడు. అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించి నష్టపరిహారం అందేలా చూడాలని బాబు వేడుకుంటున్నాడు.

భర్తతో గొడవపడి మహిళ ఆత్మహత్య

ప్రజాశక్తి - ఎర్రగుంట్ల

పట్టణ పరిధిలోని సుందరయ్య కాలనీకి చెందిన మంజుల (42) అనే మహిళ నీటి కుంటలో పడి ఆత్మహత్య చేసుకున్న ఘటన మంగళవారం చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల మేరకు.. మంజుల తన భర్త శివయ్యతో గొడవ పడి ఇంటి నుండి మండల పరిధిలోని కోడూరు గ్రామ శివారులోని తమ భూమి వద్దకు వచ్చి, మనస్థాపంతో పక్కనే ఉన్న నీటకుంటలో పడి ఉదయం ఎనిమిది గంటల ప్రాంతంలో ఆత్మహత్య చేసుకుంది. మృతురాలి భర్త శివయ్య ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ ప్రవీణ్‌కుమార్ తెలిపారు.

ఖరీఫ్ సాగుకు రైతులు సన్నద్ధం

ప్రజాశక్తి - పులివెందుల రూరల్



తయారవుతున్న వ్యవసాయ పరికరాలు

ఖరీఫ్ సీజన్ సాగుకు రైతులు సన్నద్ధమవుతున్నారు. ఆ మేరకు రైతులు వారి వద్దనున్న వ్యవసాయ పరికరాలను పదును పెడుతున్నారు. వాతావరణం కూడా అను కూలించడంతో వేసవి దుక్కులు అనంతరం చేపట్టే పనులపై ఆసక్తి చూపుతున్నారు. ఇటీవల పదును వర్షాలు పడడంతో రైతులు వ్యవసాయ పనుల్లో నిమగ్నమవుతున్నారు. దీంతో క్షణం తీరిక లేకుండా రైతులు పొలం గట్లవైపు తిరుగు తున్నారు. ఎండలు ఉన్నప్పటికీ ఈదురు గాలులు మొదలయ్యాయి. సాధారణంగా మే 15 నుంచి ప్రకృతి సహజ సిద్ధంగా గాలులు మొదల వుతాయి. జూన్‌లో మొదలవ్వాల్సిన ఏరువాక సేద్యాలు బహుశా ఈ ఏడాది ముందస్తుగా వచ్చే శాయి. ఈ వేసవి దుక్కులు ఏడాది పొడవునా సాగు చేసుకునే పంటలకు మిక్కిలి దోహద పడతాయి. దీన్ని దృష్టిలో పెట్టుకుని వేసవి దుక్కు లకు అధిక ప్రాధాన్యతనిస్తున్నారు. ప్రతి ఏటా ప్రవేశించే నైరుతి రుతుపవనాలు కూడా జూన్ మొదటి లేదా రెండో వారంలో ప్రవేశిస్తాయని అధికారులు చెబుతున్నారు. వర్షాలు కూడా ఈ ఎడాది సాధారణంగానే ఉంటాయని వాతావరణ శాఖ చెబుతోంది. ఖరీఫ్ సీజన్‌లో ప్రకృతి అన్ని విధాలా రైతులకు అనుకూలించాలని ఆశిద్దాం.

పురపాలక సమస్యలపై ప్రత్యేక దృష్టి

- రూ.700తో మాంసం విక్రయం.. 150చోట్ల సిసి కెమెరాల ఏర్పాటు

ప్రజాశక్తి - పులివెందుల రూరల్



సమావేశంలో మాట్లాడుతున్న చైర్మన్ వరప్రసాద్

పులివెందుల పురపాలక సమస్యలపై కౌన్సిలింగ్ ప్రత్యేకత సాధించిందని పురపాలక ఇన్‌ఛార్జి, వైస్ చైర్మన్ వైయస్ మనోహర్ రెడ్డి, పురపాలక చైర్మన్ డాక్టర్ వల్లపు వరప్రసాద్, వైస్ చైర్మన్ హాఫీజుల్లా తెలిపారు. మున్సిపాలిటీ పరిధిలో మోడల్ టౌన్‌కు సంబం ధించి అభివృద్ధి పనులు చురుగ్గా సాగుతు న్నాయని, అయినా కొందరు విమర్శలు చేయడం సబబు కాదన్నారు. ప్రతి కౌన్సిలర్ తమ వార్డుల్లో పర్యటించి సమస్యలు తెలుసుకుని తమ దృష్టికి తెస్తే వాటిని వెంటనే పరిష్కరిస్తామన్నారు. ముఖ్యంగా పర్యావరణ పరిరక్షణ బాధ్యత ప్రతి ఒక్కరిదీ అన్నారు. ఇందుకు సంబంధించి మాన వతా స్వచ్ఛంద సేవా సంస్థ ప్లాస్టిక్‌ను నివారించే దిశగా క్లాత్ దుస్తులను అందించారు. ఇటీవల దినపత్రికల్లో మాంసం విక్రయాలపై వచ్చిన కథ నాలకు సంబంధించి చైర్మన్ వరప్రసాద్ మాట్లా డుతూ మాంసానికి సంబంధించి వచ్చే పైలెట్ ప్రాజెక్టుగా ఆదివారం తన ఆధ్వర్యంలో డాక్టర్లు సర్టిపై చేసిన మాంసాన్ని రూ.700 ఫిష్ హబ్ సమీపంలో విక్రయించేలా ఏర్పాటు చేశా మన్నారు. పులివెందుల మున్సిపాలిటీ పరిధిలో 150 చోట్ల నిఘా నేత్రాలను కూడా ఏర్పాటు చేయబోతున్నామని తెలిపారు. అనంతరం పురపాలకలో పలు అభివృద్ధి పనులకు కౌన్సిలింగ్ ఆమోదం తెలిపింది. కార్యక్రమంలో కౌన్సిలర్లు కోడి రమణ, పార్నపల్లి కిషోర్, కొండలరావు, ఖాదర్‌బాషా, శైలజ, భార్గవి, కో-ఆప్షన్ చంద్రమౌళి, పురపాలక అధికారులు పాల్గొన్నారు.

సస్పెన్షన్‌కు నిరసనగా రాజీనామాలు



మాట్లాడుతున్న కౌన్సిలర్ శివజ్యోతి

ప్రజాశక్తి - ప్రొద్దుటూరు

టిఎన్‌టియుసి జిల్లా అధ్యక్షులు కుతుబుద్దీన్‌ను, 33వ వార్డు కౌన్సిలర్ శివజ్యోతిని టిడిపి నుండి సస్పెన్షన్ చేసినందుకు నిరసనగా ఆయా అనుబంధ సంఘాల నాయకులు తమ పదవులకు రాజీనామా చేస్తున్నట్లు ప్రకటించారు. ఆ మేరకు వారు కుతుబుద్దీన్ కార్యాలయంలో మంగళవారం విలేకరుల సమావేశంలో ప్రకటన చేశారు. అనంతరం కౌన్సిలర్ శివజ్యోతి మాట్లాడుతూ బిసి, మైనార్టీల పట్ల తెలుగుదేశం పార్టీ వివక్ష చూపుతోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. తనతోపాటు తన భర్త కుతుబుద్దీన్ టిడిపిలో కొనసాగుతున్నామని, రెండు వారాల క్రితం తాము నియమనిబంధనలు పాటించకపోవడం వల్ల తమను సస్పెన్షన్ చేస్తున్నట్లు పత్రికల ద్వారా తెలుసుకున్నామన్నారు. తామెక్కడ నిబంధనలను ఉల్లంఘించామన్నది స్పష్టత లేదన్నారు. షోకాజ్ నోటీస్ ఇవ్వాలని ఉన్నా దాన్ని ఉల్లంఘించారన్నారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో రామసుబ్బారెడ్డికి వ్యతిరేకంగా రమణయ్య వేసిన నామినేషన్‌కు ప్రపోజర్‌గా విత్‌డ్రా చేసుకున్న కారణంగా సస్పెన్షన్ అని పెద్దల ద్వారా తెలిసిందన్నారు. పోలిట్‌బ్యూరో సభ్యుడు శ్రీనివాసులరెడ్డి అభ్యర్థన మేరకు తాము సంతకం చేశామని, టిడిపిలో కొనసాగుతూ స్వతంత్ర్య అభ్యర్థికి ఎందుకు మద్దతిస్తామని ప్రశ్నించారు. షోకాజ్ నోటీస్ ఇచ్చి ఉంటే తాము వివరణ ఇచ్చేవారమన్నారు. రాజకీయంగా కుతుబుద్దీన్ ఎదిగేది ఇష్టంలేక వివక్షకు గురిచేస్తున్నారన్నారు. కుతుబుద్దీన్ మాట్లాడుతూ పోలిట్‌బ్యూరో సభ్యుడు శ్రీనివాసులరెడ్డి రెండేళ్లుగా వివక్ష చూపుతున్నప్పటికీ నెట్టు కొస్తున్నామన్నారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో మైదుకూరు మున్సిపాలిటీ నుండి ఇరువురు, ప్రొద్దుటూరు మున్సిపాలిటీ నుండి ఒకరు మద్దతు ఉపసంహరించుకుంటే శివజ్యోతిపై మాత్రమే చర్యలు తీసుకోవడం వివక్ష కాదా అని ఆయన ప్రశ్నించారు. రాజీనామాల విషయం బుధవారం లోకేష్‌బాబు దృష్టికి తీసుకెళ్తామని కుతుబుద్దీన్ తెలిపారు.

ఘనంగా సిఐటియు ఆవిర్భావ దినోత్సవం

ప్రజాశక్తి - జమ్మలమడుగు



సిఐటియు పతాకాన్ని ఆవిష్కరిస్తున్న నాయకులు

సెంటర్ ఆఫ్ ఇండియన్ ట్రేడ్ యూనియన్స్ (సిఐటియు) 53వ ఆవిర్భావ దినోత్సవాన్ని పట్టణంలోని సిఐటియు స్థూపం వద్ద మంగళవారం నాయకులు దాసరి విజయ్, ఏసుదాసు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు సిఐటియు జెండాను ఆవిష్కరించి, కేక్ కట్ చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ 1970 మే 30న కలకత్తా నగరంలో సిఐటియు ఆవిర్భవించిందన్నారు. అప్పటి నుంచి కార్మికుల సమస్యల మీద రాజీలేని పోరాటాలు నిర్వహిస్తోందన్నారు. దేశంలో కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యల మీద నిజాయితీగా పెద్ద ఎత్తున పోరాటాలు చేస్తోందన్నారు. కార్యక్రమంలో సిఐటియు ఆటో వర్కర్స్ యూనియన్ నాయకులకు కమల్‌బాషా, దస్తగిరి, మస్తాన్, పాములేటి, హాజీవలి, మున్సిపల్ కార్మికులు పాల్గొన్నారు.

ప్రొద్దుటూరు : కార్మికలోక సంక్షేమమే సిఐటియు ధ్యేయమని పలువురు కార్మిక నాయకులు తెలిపారు. సిటు 53వ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని మంగళవారం స్థానిక మున్సిపల్ కార్యాలయ సమీపంలో సిటు పతాకావిష్కరణ చేశారు. ఈ సందర్భంగా మున్సిపల్ కార్మిక (ప్రొద్దుటూరు శాఖ) సంఘ ప్రధాన కార్యదర్శి సాల్మన్ మాట్లాడుతూ కార్మికులకు ఏకష్టం వచ్చినా ముందుండి పోరాడేది సిటు అన్నారు. కార్యక్రమంలో సిటు పట్టణ కార్యదర్శి బిర్రు విజయకుమార్, సిటు నాయకులు ఓబులేసు, రవికుమార్, బాలసుబ్బయ్య, మున్సిపల్ కార్మిక సంఘ నాయకులు రవణమ్మ, గుర్రమ్మ, లక్ష్మీదేవి, రమాదేవి, సురేష్, లంక రవి పాల్గొన్నారు.

అసత్య ప్రచారాలను తిప్పికొడదాం : ఎమ్మెల్యే

ప్రజాశక్తి - జమ్మలమడుగు

ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాల విషయంలో ప్రతిపక్షాలు చేస్తున్న విమర్శలను సమర్థవంతంగా తిప్పికొట్టాలని ఎమ్మెల్యే డాక్టర్ సుధీర్‌రెడ్డి పిలుపునిచ్చారు. మంగళవారం సాయంత్రం బొమ్మేపల్లెలో ఆయన గడపగడప మనప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ప్రతి ఇంటికి వెళ్లి గత ప్రభుత్వంలో ఏం జరిగింది.. జగన్ సిఎం అయ్యాక ఏం చేస్తున్నారు అనే వివరాలతో రూపొందించిన కరపత్రాల పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ వైసిపి అధికారంలోకి వచ్చాక ఇప్పటికే 90 శాతంపైగా హామీలను నెరవేర్చామని తెలిపారు. సంక్షేమం మాత్రమే కాదని, అభివృద్ధిని కూడా చేపట్టామన్నారు. కార్యక్రమంలో వైసిపి రాష్ట్ర యువజన కార్యదర్శి హను మంత్‌రెడ్డి, సర్పంచు రామ్‌నాథ్‌రెడ్డి, మండల అధికారులు, సచి వాలయ ఉద్యోగులు, పార్టీ నాయకులు ప్రతాప్‌రెడ్డి, అమర్నాథ్‌రెడ్డి, మల్లికార్జున, శ్రీనివాసులు, సత్యనారాయణరెడ్డి, నాయకులు, వాలంటీర్లు పాల్గొన్నారు.

చుక్కల భూములకు శాశ్వత పరిష్కారం

ప్రజాశక్తి - దువ్వూరు

చుక్కల భూములకు శాశ్వత పరిష్కారంగా రైతులకు ఆ భూముల నుండి విముక్తి కలిగిస్తున్నామని మైదుకూరు ఎమ్మెల్యే రఘురామిరెడ్డి అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు సుభిక్షంగా ఉంటే రాష్ట్రం క్షేమంగా ఉంటుందన్నారు. రాష్ట్రంలో 70శాతం వ్యవసాయం మీద ఆధారపడి ఉందని, రైతులకు మేలు చేస్తే ప్రజలకు కూడా మేలు జరుగుతుందని పేర్కొన్నారు. చుక్కల భూమి నుండి 618 మంది లబ్ధిదారులుగా 1,359 ఎకరాల చుక్కల భూమి నుండి తొలగించామని అన్నారు. రాష్ట్ర వ్యవసాయ శాఖ ఇరగంరెడ్డి తిరుపాల్‌రెడ్డి, ఎంపిపి కానాల జయచంద్రారెడ్డి, జడ్‌పిటిసి కృష్ణయ్య, తహశీల్దార్ రమాకుమారి, ఎంపిడిఒ జగదీశ్వర్‌రెడ్డి, సర్పంచు చెనరాయుడు పాల్గొన్నారు

ఉత్తమ సేవలకు గుర్తింపు

ప్రజాశక్తి - ఎర్రగుంట్ల



ఎస్‌పిచే ఉత్తమ సేవా పత్రాన్ని అందుకుంటున్న శ్రీనివాసులురెడ్డి

ఎర్రగుంట్ల పోలీస్‌స్టేషన్‌లో విధులు నిర్వర్తిస్తున్న కలమల్ల శ్రీనివాసులురెడ్డి, కె.ఆంజనేయులు, ఆర్.వి. ఆంజనేయులు సేవలను గుర్తిస్తూ మంగళ వారం ఎస్‌పి అన్బు రాజన్ వారికి ఉత్తమ సేవ పత్రం అందించి, అభినందించారు. ఈ సందర్భంగా ఎర్రగుంట్ల సిఐ మంజునాథరెడ్డి, ఎస్ఐలు కృష్ణయ్య, ప్రవీణ్‌కుమార్ ప్రత్యేకంగా అభినందించి. వారి సేవలను కొనియాడారు.

IN THE COURT OF THE PRINCIPAL SENIOR CIVIL JUDGE: KADAPA
E.P.No. 49 of 2022 in
O.S.No.308 of 2009.

Between:
Koppalu Hari Kumar Reddy, S/O of late Ramachandra Reddy, aged about 62 years, Hindu, resident of D.No. 20 /1021, R.K.Nagar, Kadapa City and District. **...Petitioner/D.Hr**

And

Putta Venkateswarlu, Son of P.Ramamohan, Hindu, aged about 62 years, Business, resident of D.No. 13/614, Y.V.Street, Kadapa City and District. **...Respondent/J.Dr**

ప్రతివాదికి నోటీసు

ఇందుమూలంగా తెలియజేయడమేమనగా ప్రతివాది హాజరు నిమిత్తము తేది.14.06.2023 ఉదయం 10.30 గంటలకు పై కోర్టు నందు వాయిదా కలదు. మీ హాజరు కొరకు వాయిదా వున్నది. కావున స్వయంగా కాని, వకీలు ద్వారా కాని హాజరై మీ ఆక్షేపణలు తెలియజేసుకోవలయును లేని యెడల మీ పరోక్షముగా తీర్మానించబడునని తెలియజేయడమైనది.

//రాజశ్రీ కోర్టు వారి ఉత్తర్వుల మేరకు//
యం.సురేష్ కుమార్
అడ్వకేటు, కడప. సెల్: 9440673990.

IN THE COURT OF THE IV ADDITIONAL JUNIOR CIVIL JUDGE :: KADAPA
I.A.No. 908/ 2022 In
O.S.No.760/ 2022

Patan Sadiya Begum and Others. **...Petitioner/Plaintiffs**

Vs

P.Masthan Ali Khan, S/o Late P.Murad Khan, aged 40 years, Muslim, R/a D.No.8/1506-1, Agadi Street, Saipet, Kadapa City, YSR Kadapa District. **...Respondent/Defendant No.2**

NOTICE

పిటిషనరు మీ పైన మరియు ఇరువురిపైన ఫైనల్ డిక్రి కోరుచు పై కోర్టులో పిటిషను U/o 20 Rule 18 C.P.C. క్రింద దాఖలు చేసి మీకు నోటీసు పంపగా తీసుకొనక కాలహరణము చేయగా కోర్టు వారు ఆర్డరు ప్రకారము మీకు తెలియజేయడం ఏమనగా మీరు పై కోర్టులో 15.6.2023వ తేదీన ఉదయం 10.30గంటలకు హాజరై ఏమైనా ఆక్షేపణ వున్న ఎడల తెలుపుకోవలెను. లేనంతట పరోక్షముగా తీర్మానించబడును.

//By Court Order//
S.MASTHAN VALLI
M.Com.,L.L.B.,
Advocate & Notary,
Kadapa.

IN THE COURT OF THE PRINCIPAL SENIOR CIVIL JUDGE: KADAPA
Original Suit No. 45 of 2022.

Between:
Smt. Bandaru Radhika, Wife of Ungarala Gowri Sankar, aged about 37 years, Hindu, House Hold, resident of 401, Shlipa Sadan Apartment, Maruthi Nagar, Kadapa City and District. **...Plaintiff**

And

1. Bandaru Tandava Krishna, Son of Bandaru Venkata Ramaiah, aged about 64 years, Hindu, retired employee,
2. Bandaru Hari Gopala Swamy, Son of Bandaru Tandava Krishna, aged about 33 years, Hindu, Business,

Nos.1and2 are resident of Sadhuganganna Street, Near Sarada Nilayam, Kadapa City and District. **...Defedant No.1 & 2.**

I.A.No. 221 of 2022 in Original Suit No. 45 of 2022.
NOTICE TO RESPONDENT No.1 & 2,-DEFENDANT No.1 & 2,

Please take notice that the petitioner/plaintiff has filed the above I.A. against you for grant of temporary injunction, case stands posted for your appearance either personally or through an advocate, at 10.30 A.M. on 19-06-2023 before the said court and if you fail to appear, matter will be decided exparte.

SUIT SUMMONS TO DEFENDANT No.1&2

Please take summons that the plaintiffs has filed the above suit against you for partition and dividing the plaint schedule properties as mentioned in the plaint and for permanent injunction, case stands posted for your appearance either personally or through an advocate at 10.30 A.M. on 19-06-2023 before the said court and if you fail to appear, matter will be decided exparte.

M.SURESH KUMAR, M.A.B.L.,
Advocate,
Kadapa. Cell: 9440673990.

IN THE COURT OF PRINCIPAL DISTRICT JUDGE :: KADAPA
I.A.No.2030/ 2022
O.S.No.152/ 2014

1. K.Ravi Babu S/ o K. Venkata Swamy, Hindu, aged 49 years, Business, resident of D.No. 7/ 1102, M.J.Kunta, Kadapa City and District.
2. Akumalla Lakshmi, W/o A.Raja, Hindu, resident of D.No.38/ 167-4, S.R. Nagar, Buddayapalli (post), Kadapa city and District.

...Petitioners/ 3rd parties

Vs

8. Kataru Subamma, W/o K.Narayana, aged about 51 years, Indian Hindu, r/at Chinna chowk village, H/o Mutharasupalli, Kadapa.
9. Maddileti Ramesh Reddy, S/o Rosi Reddy, aged about 55 years, Hindu, r/at D.No.3/ 462 (upstair), Rajareddy Street, Kadapa.
11. Dumopala Venkatamma, W/o D.Pedda Ranganna, aged about 50 years, Hindu, R/at Mutharasupalli village, Chinnachowk, Kadapa.
12. Karu Subbamma, W/o Karu Narayana, aged about 55 years, Hindu, under Husband's protection, r/at Mutharasupalli, H/o Chinna Chowk, Kadapa city.

...Respondents/ Plaintiffs/ Defendants

NOTICE TO RESPONDENTS No.8,9,11,12

పై I.A.లోని పిటిషనర్స్‌ను పై దావాలోనికి ప్రతివాదులుగా చేర్చుమని పై పిటీషన్ దాఖలు చేసి ఉన్నారు. పై పిటీషన్‌లో మీ హాజరు నిమిత్తమై వాయిదా 14.06. 2023న ఉన్నది. కావున మీరు 14.06.2023న ఉదయం 10.30 గం॥లకు పై కోర్టులో స్వయముగా గానీ లేదా వకీలు ద్వారా గానీ హాజరై మీకు ఏమైనా ఆక్షేపణలు ఉన్న యెడల తెలుపుకొనవలెను. లేని యెడల మీ పరోక్షమున తీర్మానించబడును.

//By Order of Court//
P.RAJENDRA PRASAD
Advocate for Petitioner

కొడాలి నాని వ్యాఖ్యలు శోచనీయం

వేంపల్లె : కాపు సామాజిక వర్గంపై ఎమ్మెల్యే కొడాలి నాని చేసిన వ్యాఖ్యలు శోచ నీయమని రాయలసీమ బలిజ ఐక్య పోరాట సమితి నాయకుడు కటిక రాజా విమర్శించారు. స్థానికంగా మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఎమ్మెల్యే స్థాయిలో కొడాలి నాని కాపులను దూషించడం సరైందికాదన్నారు. నోటిని అదుపులో పెట్టుకోవాలని, లేకపోతే కాపులు కొడాలి నానికి తగిన బుద్ధి చెబుతారన్నారు. కొడాలి నాని వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. నాని బహిరంగంగా కాపులకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ఇలాంటి అనుచిత వ్యాఖ్యలు చేస్తే సహించేది లేదని హెచ్చరించారు.

సంక్షేమ పథకాలు అందించడంలో వాలంటీర్లే కీలకం

పులివెందుల రూరల్ : ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలు లబ్ధిదారులకు అందించడంలో వాలంటీర్లే కీలకమని ఒఎస్‌డి అనిల్‌కుమార్‌రెడ్డి, మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్, వైస్ చైర్మన్ వైఎస్ మనోహర్‌రెడ్డి తెలిపారు. సచివాలయాలకు సంబంధించి పురపాలక ఆవరణలో మంగళవారం వాలంటరీలకు పురస్కార సభను ఏర్పాటు చేశారు. ముఖ్యఅతిథులుగా వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి పరిపాలనలో విద్య, వైద్యం గురించి ప్రత్యేకదృష్టి సారించి కోట్ల రూపాయలు ఖర్చు చేసిన విషయం తెలిసిందేనని తెలిపారు. చెన్నారెడ్డి కాలనీకి చెందిన లత అనే వాళ్ళ ఇంటికి మొదటసారిగా వజ్ర అవార్డు వచ్చిందన్నారు. సేవ రత్నకు సంబంధించి అయిదు మంది, సేవా మిత్రకు సంబంధించి 347 మందికి అవార్డు రావడం సంతోషంగా ఉందన్నారు. వీరికి శాలువా కప్పి, మెడల్ ఇచ్చి సన్మానించారు. అంతకుమునుపు వైసిపి ప్రభుత్వం ఏర్పాటైన సందర్భంగా కేక్ కట్ చేశారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ ఆఫీజుల్లా, పురపాలక కమిషనర్ వివి నరసింహారెడ్డి, కౌన్సిలర్లు, వాలంటీర్లు, సచివాల అడ్మిన్లు పాల్గొన్నారు

నేడు ప్రొద్దుటూరుకు లోకేష్ : ప్రవీణ్

ప్రొద్దుటూరు (పుట్టపర్తి సర్కిల్) : టిడిపి ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ చేపట్టిన యువగళం పాదయాత్ర బుధవారం సాయంత్రం ప్రొద్దుటూరుకు చేరుకుంటుందని ఆ పార్టీ ఇన్‌ఛార్జి జివి ప్రవీణ్‌కుమార్‌రెడ్డి తెలిపారు. స్థానిక టిబి రోడ్డులోని తన కార్యాలయంలో మంగళవారం ఆయన మాట్లాడుతూ జమ్మలమడుగు నుంచి లోకేష్ పాదయాత్ర చౌడూరు మీదుగా ప్రొద్దుటూరు చేరుకుంటుందన్నారు. ఈ సందర్భంగా ఆయనకు ఘన స్వాగతం పలుకనున్నట్లు తెలిపారు. తెలుగు తమ్ముళ్లు, యువకులు, మహిళలు, పార్టీ అభిమానులు, కార్యకర్తలు ప్రతి ఒక్కరూ అశేష సంఖ్యలో పాల్గొని పాదయాత్ర కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ప్రవీణ్ కోరారు.

రిజిస్ట్రేషన్ ఛార్జీలు పెంచాలనుకోవడం దుర్మార్గం

ప్రజాశక్తి - వేంపల్లె

వైసిపి ప్రభుత్వం మరోసారి రిజిస్ట్రేషన్ల ఛార్జీలను పెంచాలనుకోవడం దుర్మార్గమని టిడిపి ఫైనాన్స్ కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ మహమ్మద్ షబ్బీర్, టిడిపి రైతు విభాగం జిల్లా అధ్యక్షుడు బాలస్వామిరెడ్డి పేర్కొన్నారు. మంగళవారం వేంపల్లెలో వారు విలేకరులతో మాట్లాడారు. సమావేశంలో టిడిపి నాయకులు పివి రమణ, మైనార్టీ మండల ప్రధాన కార్యదర్శి మాబు షరీఫ్, గొటూరు నాగ భూషణం, రామసుబ్బారెడ్డి పాల్గొన్నారు.

మూఢనమ్మకాలపై అవగాహన

ప్రజాశక్తి - ఎర్రగుంట్ల

పట్టణ పరిధిలోని గ్రంథాలయ శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సమ్మర్ క్యాంప్‌లో భాగంగా మంగళవారం పిల్లలకు మూఢనమ్మకాలపై అవగాహన కల్పించారు. దాదాపు 25 మంది పిల్లలు హాజరైనట్లు గ్రంథాలయ రికార్డ్ అసిస్టెంట్ ఉమా దేవి తెలిపారు. ముఖ్య అతిథిగా జెవివి జిల్లా కార్యదర్శి, ప్రముఖ మెజీషియన్ సుజన్ కుమార్ పిల్లలకు మూఢ నమ్మకాలపై అవగాహన కల్పించారు. అనంతరం మ్యాజిక్ షో చేసి పిల్లలను అలరించారు.

విభిన్నప్రతిభావంతుడికి వీల్‌ఛైర్ వితరణ

ప్రొద్దుటూరు (పుట్టపర్తి సర్కిల్) : స్థానిక ఎపి మదర్ థెరిసా విభిన్నప్రతిభావంతుల సేవాసమితి ఆధ్వర్యంలో అమృతనగర్‌కు చెందిన షఫీ అనే విభిన్న ప్రతిభా వంతుడికి మంగళ వారం వీల్‌చైర్ వితరణ చేశారు. సేవా సమితి రాష్ట్ర అధ్యక్షుడు షాకీర్ హుస్సేన్ దాతల సాయంతో అందించారు.

IN THE COURT OF THE 3rd ADDITIONAL JUNIOR CIVIL JUDGE: KADAPA
Original Suit No. 29 of 2023.

Between:
1. Vallepu Gangi Reddy Son of late Gangi Reddy, aged about 68 years, Hindu, dependent , resident of Balijapalle Village, H/o Mamillapalle, C.K. Dinne Mandal, Kadapa District.

And 4 Others. ...Plaintiff

And

15. Madam Bellam Nagamunemma D/o Chinna Kondaiah, aged about 53years, Hindu, Housewife residents of D.No.92/115, Balijapalle Village, H/o Mamillapalle, C.K. Dinne Mandal, Kadapa District. **...Defendant No.15.**

I.A.No. 21 of 2023 in Original Suit No. 29 of 2023.
NOTICE TO RESPONDENT No.15.-DEFENDANT No.15.

Please take notice that the ptitioner/plaintiff has filed the above I.A. against you for grant of temporary injunction, case stands posted for your appearance either personally or through an advocate, at 10.30 A.M. on 07-07-2023 before the said court and if you fail to appear, matter will be decided exparte.

SUIT SUMMON TO DEFENDANT No.15

Please take summons that the plaintiffs has filed the above suit against you for partition and separate possession of plaintiffs 2/3rd share of the suit schedule Property and for permanent injunction, case stands posted for your appearance either personally or through an advocate at 10.30 A.M. on 07-07-2023 before the said court and if you fail to appear, matter will be decided exparte.

M.SURESH KUMAR, M.A.B.L.,
Advocate,
Kadapa. Cell: 9440673990.

IN THE COURT OF THE ADDITIONAL SENIOR CIVIL JUDGE: KADAPA
Original Suit No. 69 of 2022.

Between:
Lakkireddy Rama Gangi Reddy, Son of L. Ranga Reddy, aged about 53 years, Hindu, Cultivation resident of D.No. 5/26, Nandipalli Village, Kotha luru Post, Vempalli Mandal, Kadapa District. **...Plaintiff**

And

7. A.Gangavathamma, wife of A. Eswar Reddy, aged about 48 years, Hindu, Cultivation, resident of Gondhipalle Village and Post, Pendlimarri Mandal, Kadapa District. **...Defendant No.7**

I.A.No. 316 of 2022 in Original Suit No. 69 of 2022.
NOTICE TO RESPONDENT Nos.7.-DEFENDANT Nos.7.

Please take notice that the petitioner/plaintiff has filed the above I.A. against you for grant of temporary injunction, case stands posted for your appearance either personally or through an advocate, at 10.30 A.M . on 10.07.2023 before the said court and if you fail to appear, matter will be decided exparte.

I.A.No. 317 of 2022 in Original Suit No. 69 of 2022.
NOTICE TO RESPONDENT Nos.7.-DEFENDANT Nos.7.

Please take notice that the petitioner/plaintiff has filed the above I.A. is filed reatrain the 12th respondent-12th defendant from making payment of the compensation amount of the B-Schedule of the petition, case stands posted for your appearance either personally or through an advocate, at 10.30 A.M. on 10.07.2023 before the said court and if you fail to appear, matter will be decided exparte.

SUIT SUMMON TO DEFENDANT No.7

Please take summons that the plaintiffs has filed the above suit against you for partition and separate possession of the plaint schedule properties and for permanent injunction, case stands posted for your appearance either personally or through an advocate at 10.30 A.M. on 10.07.2023 before the said court and if you fail to appear, matter will be decided exparte.

M.SURESH KUMAR, M.A.B.L.,
Advocate,
Kadapa. Cell: 9440673990.